# సంజయ్ కల్వకుంట్లపై అభిమానం

- కోరుట్ల బీఆర్ఎస్ అభ్యర్థికి రోజురోజుకూ పెరుగుతున్న మద్దతు
- నామినేషన్ ఖర్చుల కోసం విరాళం
- ఇప్పటికే రేగుంట,డబ్బ గ్రామస్తుల అందజేత
- బీఆర్ఎస్‌లోకి చేరికల జోరు



డబ్బాలో మహిళలకు గులాబీ కండువా కప్పి బీఆర్ఎస్‌లోకి ఆహ్వానిస్తున్న ఎమ్మెల్యే అభ్యర్థి కల్వకుంట్ల సంజయ్

మెట్‌పల్లి, అక్టోబర్ 27: ప్రజాసేవే లక్ష్యంగా రాజకీయాల్లోకి వచ్చిన బీఆర్ఎస్ కోరుట్ల నియోజకవర్గం ఎమ్మెల్యే అభ్యర్థి డాక్టర్ కల్వకుంట్ల సంజయ్‌కు ప్రజల నుంచి మద్దతు రోజురోజుకూ పెరుగుతున్నది. కోరుట్ల, మెట్‌పల్లి పట్టణాలతో పాటు ఇబ్రహీంపట్నం, మల్లాపూర్, కోరుట్ల, మెట్‌పల్లి మండలాల్లో కాంగ్రెస్, బీజేపీ నుంచి చేరికలు జోరందుకున్నాయి. డాక్టర్ కల్వకుంట్ల సంజయ్, ఎమ్మెల్యే కల్వకుంట్ల విద్యాసాగర్‌రావు గులాబీ కండువాలు కప్పి బీఆర్ఎస్‌లోకి ఆహ్వానిస్తున్నారు. అదే విధంగా సంజయ్‌కు మద్దతు ఇస్తూ భారీ మెజార్టీతో గెలిపించేందుకు వివిధ కుల సంఘాలు, శ్రామిక వర్గాలకు చెందిన పలు యూనియన్లు ఇప్పటికే ఏకగ్రీవ తీర్మానం చేయడం విశేషం. మరో వైపు నామినేషన పత్రాల దాఖలకు సంబంధించి అవసరమైన ఖర్చులు తామే చెల్లిస్తామంటూ పలు సంఘాల సభ్యులు ముందుకు వస్తున్నాయి. మల్లాపూర్ మండలం రేగుంట గ్రామానికి చెందిన బీఆర్ఎస్ శ్రేణులు తలా కొంత జమ చేసి రూ.21 వేలు నగదును గురువారం అందజేసిన విషయం తెలిసిందే. ఇబ్రహీంపట్నం మండలం డబ్బా లోని రజక సంఘం సభ్యులు సైతం తాము సైతం అంటూ ముందుకు వచ్చి రూ.5 వేలు నగదును అందజేసి డా. కల్వకుంట్ల సంజయ్‌పై తమ అభిమానం చాటుకున్నారు. వీరితో పాటు మరిన్ని కుల సంఘాలు కూడా అదే బాటలో నామినేషన్‌కు అవసరమైన ఖర్చుల కోసం తమ ఉడుత భక్తిగా సహాయం అందించేందుకు ముందుకు వస్తున్నట్లు తెలుస్తున్నది.

# బీఆర్ఎస్ గెలుపునకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలి

ఎమ్మెల్యే కల్వకుంట్ల విద్యాసాగర్‌రావు



సమావేశంలో మాట్లాడుతున్న కల్వకుంట్ల విద్యాసాగర్‌రావు

ఇబ్రహీంపట్నం, అక్టోబర్ 27: బీఆర్ఎస్ గెలుపునకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని కోరుట్ల ఎమ్మెల్యే కల్వకుంట్ల విద్యాసాగర్‌రావు, బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి డాక్టర్ సంజయ్ కల్వకుంట్ల అన్నారు. శుక్రవారం మండల కేంద్రంలోని శ్రీ వెంకటేశ్వరస్వామి ఫంక్షన్‌హాల్‌లో మండల స్థాయి బూత్ ఏజెంట్లతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ, ప్రతి బూత్ స్థాయి ఏజెంట్లు, కార్యకర్తలు సైనికుల్లా పని చేయాలని, సీఎం కేసీఆర్ ప్రవేశపెట్టిన పథకాలు, మ్యానిఫెస్టోను ప్రజల్లోకి తీసుకెళ్లాలని సూచించారు. కేంద్ర ప్రభుత్వం రాష్ట్రానికి చేస్తున్న అన్యాయంపై, గత కాంగ్రెస్ పాలనలో జరిగిన అభివృద్ధి, తొమ్మిదిన్నర సంవత్సరాల్లో బీఆర్ఎస్ ప్రభుత్వం చేసిన అభివృద్ధిని ప్రజలకు వివరించాలన్నారు. సమావేశంతో ఎంపీపీ జాజాల భీమేశ్వరి, వైస్ ఎంపీపీ లక్ష్మారెడ్డి, బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు దశరథ్‌రెడ్డి, ప్రధాన కార్యదర్శి నేమూరి సత్యనారాయణ, బీఆర్ఎస్ గ్రామాధ్యక్షుడు రెబ్బాటి రాజేందర్, ప్రజాప్రతినిధులు, నాయకులు, మండల బూత్ స్థాయి ఏజెంట్లు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# రేవంత్‌రెడ్డికి రైతులు గుణపాఠం చెప్పడం ఖాయం

- కాంగ్రెస్, బీజేపీ నాయకుల మాటలను ప్రజలు నమ్మవద్దు
- బీఆర్ఎస్ పార్టీ మండలాధ్యక్షుడు తోట శ్రీనివాస్

మల్లాపూర్, అక్టోబర్ 27: రానున్న అసెంబ్లీ ఎన్నికల్లో పీసీసీ అధ్యక్షుడు రేవంత్‌రెడ్డికి రైతులే తగిన గుణపాఠం చెప్పడం ఖాయమని బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు తోట శ్రీనివాస్ అన్నారు. శుక్రవారం మండల కేంద్రంలో స్థానిక బీఆర్ఎస్ నాయకులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, రైతుల సంక్షేమం కోసం సీఎం కేసీఆర్ దేశంలో ఎక్క డా లేని విధంగా రైతు బీమా, రైతు బంధు, రుణ మాఫీ తదితర పథకాలను అందించారని, ప్రజల నుంచి బీఆర్ఎస్‌కు వస్తున్న ఆదరణ చూసి ఓర్వలేకనే కాంగ్రెస్ నాయకులు పనికట్టుకొని కేంద్ర ఎన్నికల సంఘానికి రైతు బంధును నిలిపివేయాలని కోరుతూ ఫిర్యాదు చేశారన్నారు. అనంతరం రేవంత్‌రెడ్డికి వ్యతిరేకంగా నినాదాలు చేశారు. ఇక్కడ ఆర్బీఎస్ జిల్లా డైరెక్టర్ దేవ మల్లయ్య, గ్రామాధ్యక్షుడు బండి లింగస్వామిగౌడ్, సర్పంచ్ భూక్యా గోవింద్‌నాయక్, ఎంపీటీసీ-1 ఆకుతోట రాజేశ్, బీఆర్ఎస్‌వై మండలాధ్యక్షుడు మేకల సతీశ్, మాజీ మండలాధ్యక్షుడు బద్దం నర్సారెడ్డి, మార్కెట్ వైస్‌చైర్మన్ ముద్దం శరత్ గౌడ్, నాయకులు బదినపల్లి ప్రేమ్, పెద్దిరెడ్డి లక్ష్మణ్, కోంపల్లి రాజు, అల్లెపు నరేశ్, ద్యాగ గంగారెడ్డి, సరికెల మహిపాల్, రాజేశ్వర్, రాకేశ్, ధనుశ్, నరేశ్, సురేశ్ తదితరులు పాల్గొన్నారు.

## రూ. లక్ష నగదు పట్టివేత

కోరుట్ల రూరల్, అక్టోబర్ 27: ఎన్నికల నిబంధనలకు విరుద్ధంగా సరైన పత్రాలు లేని రూ.లక్ష నగదును స్వాధీనం చేసుకున్నట్లు కోరుట్ల ఎస్ఐ కిరణ్‌కుమార్ శుక్రవారం తెలిపారు. నంది చౌరస్తా వద్ద వాహనాల తనిఖీ నిర్వహిస్తుండగా ఈ డబ్బులను పట్టుకున్నామని, వాటిని గ్రీవెన్స్‌సెల్ విభాగం అధికారులకు అప్పగించినట్లు ఎస్ఐ పేర్కొన్నారు.

## బండలింగాపూర్‌లో రూ.87,500 పట్టివేత

ఇబ్రహీంపట్నం, అక్టోబర్ 27: బండలింగాపూర్ శివారులోని గండి హనుమాన్ అంతర్ జిల్లా చెక్‌పోస్టు వద్ద శుక్రవారం పోలీసులు తనిఖీలు నిర్వహిస్తుండగా ఓ కారులో ఎలాంటి అనుమతులు లేకుండా తరలిస్తున్న రూ. 87.500 నగదును పోలీసులు పట్టుకున్నారు. పట్టుబడ్డ నగదును సీజ్ చేసి జిల్లా గ్రీవెన్స్ సెల్ అధికారులకు అప్పగిస్తున్నట్లు ఎస్ఐ ఉమాసాగర్ తెలిపారు.

## 31న మెగా కంటి వైద్య శిబిరం

మల్లాపూర్, అక్టోబర్ 27: మొగిలిపేట గ్రామంలో లయన్స్‌క్లబ్ ఆధ్వర్యంలో రేకుర్తి కంటి దవాఖాన సహకారంతో ఈ నెల 31న నిర్వహించనున్న ఉచిత మెగా కంటి వైద్య శిబిరం కరపత్రాలను రీజియన్ చైర్మన్ శివ శ్రీనివాస్ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, కంటి పరీక్షలు చేయించుకోవాలనుకునే వారు రేషన్‌కార్డు, ఆధార్‌కార్డు, జిరాక్స్ ప్రతులతో లయన్స్ క్లబ్ శిబిరానికి రావాలని కోరారు. అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఇక్కడ అధ్యక్షుడు సంజీవ్, రీజియన్ కార్యదర్శి రుద్ర రాంప్రసాద్, కార్యదర్శి తోట రాజారెడ్డి, సభ్యులు చిన్నారెడ్డి, తోకల రాజు, మిట్టపల్లి మహేశ్, రాణవేని లింబన్న, రమేశ్, లక్ష్మీనారాయణ, ప్రసాద్‌తోపాటు పలువురు పాల్గొన్నారు.

# ఆశీర్వదించండి.. అభివృద్ధి చేస్తా

- బీఆర్ఎస్ అభ్యర్థి సంజయ్ కల్వకుంట్ల
- కోరుట్లలో ప్రచారం



కోరుట్ల రూరల్: ప్రచారం చేస్తున్న కల్వకుంట్ల సంజయ్

కోరుట్ల రూరల్, అక్టోబర్ 27: ఎన్నికల్లో తనను ఆశీర్వదించి ఎమ్మెల్యేగా భారీ మెజార్టీతో గెలిపిస్తే నియోజకవర్గాన్ని మరింతగా అభివృద్ధి చేస్తానని బీఆర్ఎస్ కోరుట్ల ఎమ్మెల్యే అభ్యర్థి డాక్టర్ కల్వకుంట్ల సంజయ్ అన్నారు. శుక్రవారం కోరుట్ల పట్టణంలోని 15వ వార్డులో ఇంటింటా ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ, తెలంగాణ సుభిక్షం కోసం బీఆర్ఎస్ ప్రభుత్వాన్ని ఆదరించాలని కోరారు. ప్రతిపక్షాల మాటలు నమ్మిమోసపోవద్దని, బీఆర్ఎస్ మళ్లీ అధికారంలోకి రావడం, కేసీఆర్ హ్యాట్రిక్ సీఎం కావడం ఖాయం అని అన్నారు. ఇంటింటా తిరుగుతూ కారు గుర్తుకు ఓటు వేయాలని అభ్యర్థించారు. ఆయన వెంట మున్సిపల్ చైర్‌పర్సన్ అన్నం లావణ్య, కౌన్సిలర్లు ఆడెపు కమల, బలిజ పద్మ, యాటం పద్మ, కౌన్సిలర్లు, బీఆర్ఎస్ నాయకులు పాల్గొన్నారు.

## వెంకట్రావుపేటలో సరోజ

మారుతీనగర్, అక్టోబర్, 27 : మెట్‌పల్లి పట్టణంలో విలీన గ్రామమైన వెంకట్రావుపేటలో తన తనయుడు, కోరుట్ల ఎమ్మెల్యే బీఆర్ఎస్ అభ్యర్థి డాక్టర్ సంజయ్ కల్వకుంట్ల ఆశీర్వదించి గెలిపించాలంటూ తల్లి సరోజ ఇంటింటా ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా మున్సిపల్ చైర్‌పర్సన్ రాణవేని సుజాత, మున్సిపల్ ఉపాధ్యక్షుడు చంద్రశేఖర్‌రావు, స్థానిక కౌన్సిలర్ కొమిరెడ్డి జ్యోతితో కలిసి సీఎం కేసీఆర్ ప్రవేశపెట్టి అమలు చేస్తున్న పలు సంక్షేమ పథకాలతో కూడిన కరపత్రాలను అందజేసి ఓటు వేయాలని కోరారు. కార్యక్రమంలో ఆయా వార్డుల కౌన్సిలర్లు, బీఆర్ఎస్ నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

## నేడు మల్లాపూర్ మండలంలో

మెట్‌పల్లి, అక్టోబర్ 27: బీఆర్ఎస్ కోరుట్ల నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థి డాక్టర్ కల్వకుంట్ల సంజయ్ శనివారం మల్లాపూర్ మండలంలో పర్యటించనున్నారు. ముత్యంపేట, హుస్సేన్‌నగర్, రాఘవపేట్, నడికుడ, మొగిలిపేట, మల్లాపూర్‌లో ఎన్నికల ప్రచారం చేయనున్నారు. మండల కేంద్రంలో బూత్ స్థాయి సమావేశంలో, అనంతరం కోరుట్ల మండలస్థాయి బూత్ కార్యకర్తల స మావేశంలో పాల్గొంటారని పార్టీ వర్గాలు తెలిపాయి.

## పట్టణంలో నాయకుల ప్రచారం

కోరుట్ల రూరల్, అక్టోబర్ 27: పట్టణంలోని పదో వార్డులో మున్సిపల్ వైస్‌చైర్మన్ గడ్డమీది పవన్ ఆధ్వర్యంలో బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి కల్వకుంట్ల సంజయ్‌కు మద్దతుగా ఇంటింటా ప్రచారం చేశారు. బీడీ కార్మికులు, గృహిణులు, వివిధ వర్గాల ప్రజలను కలిసి కారు గుర్తుకు ఓటు వేయాలని అభ్యర్థించారు. సంజయ్ కల్వకుంట్లను భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు.



వెంకట్రావుపేటలో కారు గుర్తుకు ఓటెయ్యాలని ప్రచారం చేస్తున్న ఎమ్మెల్యే సతీమణి సరోజ

## పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం



సమ్మేళనంలో పాల్గొన్న పూర్వ విద్యార్థులు

మల్లాపూర్, అక్టోబర్ 27: కొత్తదాంరాజ్‌పల్లి గ్రామంలోని జడ్పీ ఉన్నత పాఠశాలలో 2008-09 విద్యా సంవత్సరంలో పదో తరగతి చదివిన పూర్వ విద్యార్థులు శుక్రవారం వాల్గొండ గ్రామంలోని గోదావరి వద్ద పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం నిర్వహించుకున్నారు. ఈ సందర్భంగా అప్పటి విద్యార్థులు చిన్నానాటి జ్ఞాపకాలను నెమరు వేసుకున్నారు. అనంతరం సహపంక్తి భోజనాలు చేశారు. ఇక్కడ పూర్వ విద్యార్థులు, ఉపాధ్యాయులు, తదితరులు పాల్గొన్నారు.

## పీహెచ్‌సీని తనిఖీ చేసిన జిల్లా వైద్యాధికారి



రికార్డులను తనిఖీ చేస్తున్న జిల్లా వైద్యాధికారి పీ శ్రీధర్

ఇబ్రహీంపట్నం, అక్టోబర్ 27: మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని జిల్లా వైద్యాధికారి పీ శ్రీధర్ శుక్రవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. సేవలు, రికార్డులను పరిశీలించారు. అనంతరం సిబ్బందితో సమీక్షా సమావేశం నిర్వహించి ఉపకేంద్రాల ద్వారా జాతీయ ఆరోగ్య కార్యక్రమాలపై సమీక్షించారు. ఆయన వెంట వైద్యాధికారి శ్రీనివాస్, అంజిత్ రెడ్డి, హరీశ్‌కుమార్, సిబ్బంది విజయభాస్కర్, ఉదయ్, ప్రసాద్, నర్సింగ్, రాజేందర్, హేమ, కృపాకర్, ఉష, నరేశ్, ఏఎన్ఎంలు పాల్గొన్నారు.

## పారిశుధ్యంపై ప్రత్యేక చర్యలు

కోరుట్ల రూరల్, అక్టోబర్ 27 : కోరుట్ల పట్టణంలో పారిశుధ్యం కోసం ప్రత్యేక చర్యలు తీసుకుంటున్నట్లు మున్సిపల్ కమిషనర్ రాజేశ్వర్ తెలిపారు. శుక్రవారం పట్టణంలోని పలు వార్డుల్లో పారిశుధ్య పనులను పరిశీలించారు. అంతకు ముందు పారిశుధ్యంపై సమీక్షా సమావేశం నిర్వహించారు. మురుగు కాల్వల శుభ్రత, పిచ్చి మొక్కల తొలగింపు, దోమల నివారణకు తీసుకోవాల్సిన జాగ్రత్తలపై పలు సూచనలు చేశారు. ఆయన వెంట శానిటరీ ఇన్‌స్పెక్టర్ గజానంద్, మున్సిపల్ సిబ్బంది తదితరులున్నారు.